
వినాయక్‌నగర్‌కాలనీలో ప్రచారం నిర్వహిస్తూ ప్రజలకు అభివాదం తెలుపుతున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి


లెక్చరర్స్‌కాలనీలో ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు


వృద్ధురాలిని ఓటు అడుగుతున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

# అభివృద్ధే మా నినాదం

## మళ్లీ ఆశీర్వదించండి..

### మోసపోతే.. గోసపడుతాం

- నిరుపేదలకు అండా.. గులాబీ జెండా
- బీఆర్‌ఎస్‌తో పేదల జీవితాల్లో వెలుగులు
- కేసీఆర్ పథకాలు దేశానికే ఆదర్శం
- ఢిల్లీ పార్టీలను బొంద పెడుదాం
- ఎన్నికల ప్రచారంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి


మోహన్‌నగర్ చౌరస్తాలో పూలు అమ్మే మహిళను బీఆర్‌ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న బీఆర్‌ఎస్ ఎల్బీనగర్ నియోజకవర్గం ఇన్‌చార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, మాజీ కార్పొరేటర్ సాగర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు రాహుల్ గౌడ్ తదితరులు

ఎల్బీనగర్/మన్సూరాబాద్/వనస్థలిపురం/హయత్‌నగర్, నవంబర్ 23: ప్రతిపక్ష బీజేపీ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు చెప్పే మాయమాటలను నమ్మి మోసపోవద్దని బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా హయత్‌నగర్ పరిధి వినాయక్‌నగర్, వినాయక్‌నగర్ ఫేజ్-1, లెక్చరర్స్‌కాలనీ, ఆర్టీసీకాలనీ, ఆర్టీసీ సూపర్‌వైజర్ కాలనీ, ఎల్లారెడ్డికాలనీ, బొమ్మలగుడి, శివంహిల్స్ తదితర కాలనీల్లో గురువారం ఉదయం పాదయాత్ర నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఇంటింటా తిరుగుతూ ఆయన నిర్వహించిన పాదయాత్రకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి మద్దతు తెలిపారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే అభివృద్ధి ఆగిపోతుందని తెలిపారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. వేలాది కోట్లతో ఎల్బీనగర్‌లో జరిగిన అభివృద్ధిని చూసి తనకు ఓటు వేయాలని కోరారు. నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలను ఇప్పటికే పరిష్కరించానని.. అసంపూర్తిగా మిగిలిన పనులను గెలిచిన అనంతరం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని తెలిపారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీ ఆ ర్ స హ

కారంతో ఎల్బీనగర్ రూపురేఖలను మారుస్తానని పేర్కొన్నారు. ఎల్బీనగర్ ప్రాంతంపై అవగాహన లేని నాయకులను నమ్మవద్దని తెలిపారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి, నాయకులు పోచబోయిన ఈశ్వరమ్మయాదవ్, కుంట్లూరు వెంకటేశ్‌గౌడ్, జక్కిడి రఘువీర్‌రెడ్డి, కొసనం ధనలక్ష్మి, కొసనం వెంకట్‌రెడ్డి, టంగుటూరి నాగరాజు, పోచబోయిన జగదీశ్‌యాదవ్, సిద్దగౌని జగదీశ్‌గౌడ్, ఆనంద్ యాదవ్, కేకేఎల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### సుధీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి


వనస్థలిపురం, నవంబర్ 23: ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా బీఆర్‌ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జయచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ దేవిరెడ్డి కమలాసుధీర్‌రెడ్డి తెలిపారు. గురువారం వనస్థలిపురంలో మహిళలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి ఎన్నో కార్యక్రమాలు, పథకాలు తీసుకొచ్చిందని తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఎంతో కృషిచేశారని తెలిపారు. కోట్లాది రూపాయల నిధులు తీసుకొచ్చి నిరంతరం అభివృద్ధి చేశారన్నారు. కారు గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్‌ఎస్ బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షుడు చింతల రవికుమార్ గుప్తా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మహిళా విభాగం డివిజన్ అధ్యక్షురాలు లతా ఆనంద్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.



మహిళల సమావేశంలో మాట్లాడుతున్న దేవిరెడ్డి కమలాసుధీర్‌రెడ్డి

### అభివృద్ధికి అండగా నిలవండి : రామ్మోహన్ గౌడ్

అభివృద్ధికి అండగా నిలవాలని.. నిత్యం ప్రజల మధ్యలో ఉండి సేవలందిస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ ఎల్బీనగర్ నియోకవర్గం ఇన్‌చార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ కోరారు. కొత్తపేట డివిజన్‌లోని మోహన్‌నగర్, కొత్తపేట పరిసర కాలనీల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ మాజీ కార్పొరేటర్ సాగర్‌రెడ్డి, లింగాల రాహుల్‌గౌడ్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ గౌడ్ మాట్లాడుతూ.. ఎల్బీనగర్‌లో బీఆర్‌ఎస్ జెండా ఎగరడం ఖాయమని తెలిపారు. కళ్లబొల్లి మాటలతో వస్తున్న ప్రతిపక్ష పార్టీలను నమ్మొద్దని.. నియోజకవర్గం ఎల్లలు కూడా తెలియని నాయకులు తాము ఎమ్మెల్యేలం అవుతామంటూ వస్తున్నారని, ప్రజల కోసం నిత్యం పనిచేసే నాయకులను గుర్తించి ఓటు వేయాలన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జీవీ సాగర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు లింగాల రాహుల్‌గౌడ్, నాయకులు ఉదయ్ గౌడ్, బొగ్గారపు వరుణ్‌చంద్ర, పాండు గౌడ్, జహీర్ ఖాన్, తాళ్ల శ్రీశైలం గౌడ్, మహేశ్‌రెడ్డి, వీబీ రుషీ, కన్నయ్య ముదిరాజ్, టి.గజేందర్ సింగ్, నాలికల నర్సింహ, నర్సింగ్‌రావు, విక్కి, రూపా సింగ్, విజయ గౌడ్, పద్మ, కొమ్ము బాబు, జగన్ యాదవ్, ప్రశాంత్‌రెడ్డి, మల్లెపాక యాదగిరి, ఇటిక్యాల యాదగిరి, జోగు నాగేశ్‌తో బీఆర్‌ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

- చైతన్యపురి మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి, సోంటి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో న్యూ మారుతీనగర్ కాలనీలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తులసీదాస్, పవన్, గట్టు శ్రీనివాస్, కృష్ణమూర్తి, విజయ రంగా, తిరుమల్‌రెడ్డి, వీరన్న యాదవ్, ప్రభాకర్‌రావు, అంజయ్య, రమణారెడ్డి, చిన్నా యాదవ్, హరిబాబు, లక్ష్మీనారాయణ, సంగిత, అనిత, సరిత, ఇంద్రా, ప్రమీలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.
- చైతన్యపురి ఫణిగిరి కాలనీలో డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు తోట మహేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొతి నర్సిరెడ్డి, బొగ్గారపు శరత్‌చంద్ర, టింకూ, ఎమిరెడ్డి భూపేష్‌రెడ్డి, శ్రీకాంత్, సుధాకర్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.
- ఎల్బీనగర్ నియోజకవర్గం ఎస్సీ ఉప కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మున్సిపల్ కాలనీలో ప్రచారాన్ని నిర్వహించారు.
- గడ్డిఅన్నారం డివిజన్‌లోని తిరుమలనగర్, సిండికేట్ బ్యాంక్ కాలనీ, సాయిబాబా కాలనీల్లో మాజీ కార్పొరేటర్ ప్రవీణ్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు జక్కల శ్రీశైలం యాదవ్, బబ్బురి ఆనంద్‌కుమార్ గౌడ్, బాలా గౌడ్, బాల సుందరం, పడిదం కృష్ణారెడ్డి, ఐలేని నర్సింహారావు, రవీందర్‌రెడ్డి, ప్రదీప్‌గౌడ్, యాద శంకర్, విక్కి గౌడ్, మోతె నాగరాజు, సంపత్, మల్లికారెడ్డి, శైలజ, విజయలక్ష్మి, అరుంధతి, వాణి, లక్ష్మి, నాగమణి, పద్మ , హసీనా, ఉమ ప్రచారం నిర్వహిచారు.
- నాగోల్ డివిజన్ పరిధి రాక్‌హిల్స్‌కాలనీ, విశాలాంధ్రకాలనీ, బాలాజీనగర్, లక్ష్మీనగర్ కాలనీల్లో మాజీ కార్పొరేటర్ చెరుకు సంగీత ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు తూర్పాటి చిరంజీవి, నాయకులు అనంతుల రాజిరెడ్డి, సతీశ్‌యాదవ్, సుర్వి రాజుగౌడ్, మైల శ్రీనివాస్, కొండల్‌రెడ్డి, మాధవరెడ్డి, గౌరి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.
- హయత్‌నగర్ డివిజన్‌లోని కాస్బాగ్ బస్తీ, పోచమ్మ బస్తీ, పీర్లకొట్టం బస్తీ, కూరగాయల మార్కెట్ గాంధీ రోడ్డు, తిరుమల కాంప్లెక్స్, అయ్యప్ప కాలనీ మెయిన్ రోడ్డు, యాదవ బస్తీల్లో బీఆర్‌ఎస్ హయత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు ఏర్పుల దేవప్రసన్నకుమార్, బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటికీ వెళ్లి బీఆర్‌ఎస్ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు ముత్యాల చంద్రశేఖర్‌రావు, సింగిరెడ్డి మల్లీశ్వరిరెడ్డి, భాస్కర్ సాగర్, సాయిచంటి, భాస్కర్ గుప్తా పాల్గొన్నారు.


గడ్డిఅన్నారం డివిజన్‌లో ప్రచారం చేస్తున్న మాజీ కార్పొరేటర్ ప్రవీణ్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు జక్కల శ్రీశైలం యాదవ్


కాస్బాగ్ బస్తీలో ఇంటింటికీ ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్ గౌడ్, ఉపాధ్యక్షుడు ఏర్పుల దేవప్రసన్నకుమార్, తదితరులు